# పీఎంశ్రీ పథకాన్ని రద్దు చేయాలి

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ**

హైదరాబాద్, మార్చి 20(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో అమలు చేస్తున్న పీఎంశ్రీ పథకంతోపాటు, మొబైల్ అంగన్ వాడీ కేంద్రాలను పూర్తిగా రద్దుచేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఐసీడీఎస్ ప్రైవేటీకరణతోపాటు, కేంద్రప్రభుత్వం తెచ్చిన జాతీయ విద్యావిధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని విమర్శించారు. పీఎం శ్రీ పథకాన్ని రాష్ట్రంలో 28 జిల్లాల్లోని 56 కేంద్రాల్లో ప్రారంభించి, మొబైల్ అంగన్‌వాడీల పేరుతో కొత్త విధానాన్ని తెస్తున్నదని తెలిపారు. దీంతో పేదలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలకు దూరమవుతారని ఆందోళన వ్యక్తంచేశారు. ఫలితంగా ఐసీడీఎస్ బలహీనపడి మూతపడే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. వీరికి రావాల్సిన 10 నెలల వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్లకు సెలవులు, ఏఎన్సీ, పీఎస్సీ తదితర టార్గెట్ల రద్దు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, అన్ని దవాఖానల్లో ఆశాలకు రెస్ట్ రూం ఏర్పాటు, తదితర న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని సూచించారు.

# ద్రోణి ప్రభావంతో ఐదురోజులు వర్షాలు

**పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం**

**ఇప్పటికే ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లు జారీచేశామని వాతావరణ కేంద్రం వెల్లడి**

హైదరాబాద్, మార్చి 20 (నమస్తే తెలంగాణ): రానున్న ఐదురోజుల్లో ద్రోణి ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్‌ను జారీచేసినట్టు గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, వడగండ్లతో కూడిన వర్షాలు పడుతాయని.. ఈ సమయంలో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉండటంతో ఆరెంజ్ అలర్ట్ చేశామని పేర్కొంది.


# 3,4వ తేదీల్లో పదోన్నతి టీచర్లకు శిక్షణ

హైదరాబాద్, మార్చి 20, (నమస్తే తెలంగాణ) : నిరుడు పదోన్నతి పొందిన టీచర్లకు సర్కారు శిక్షణ ఇవ్వనున్నది. ఈ మేరకు ఏప్రిల్ 3,4 తేదీల్లో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ట్రైనింగ్ ఇవ్వనున్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేసినట్టు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. ఏప్రిల్ 3న ఉర్దూ మీడియం టీచర్లకు హైదరాబాద్‌లో శిక్షణ ఇవ్వనున్నారు.





BLOCKBUSTER 2వ వారం





దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.15

నేడే బ్రహ్మాండమైన విడుదల





సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

నేడే బ్రహ్మాండమైన విడుదల




విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond
సంధ్య 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ | సాయిపూజ - సూరారం
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

నేడే బ్రహ్మాండమైన విడుదల




విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond
రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ | రాజధాని 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP




నేడే బ్రహ్మాండమైన విడుదల



శ్రీకృష్ణ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00 | లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.15PM